ఎవరో పాపభీతిగలవారు మక్తాయిస్తే యిచ్చినట్లు, లేకుండా చేసేరు! రెండు లక్షల రూపాయలదాకా వసూలు కావాలి ఆ స్వాములనుంచి. అడిగేవాడేడి? అడిగినా యిచ్చేవారేరి? ఒకఏడా, రెండేళ్లా స్వామీ! పద్దెనిమిది సంవత్సరాలుగా ఈ మక్తాల వసూళ్లు జరగలేదు! ఎవరితో మొరపెట్టుకోమంటావు కైలాసవాసా? తాళిగట్టిన భర్తవుగదా అని నీతో నోరువిడిచి చెప్పాననుకుంటే, నీకా కైలాసగిరివాసమే తప్ప, ఈ భూలోకమిచ్చాడ దేవతలనడిగేమేనుండే పొట్ట ఏనాడూ చెవికెక్కించిపోవలేదు కదా! ఒకవేళ ఏకశనోవుండి మామొర ఆలకించినా, భోళాశంకరుడివి కదా, ఆ పాపాత్ములు, దేవుడిసొత్తు తెగతిని బొజ్జ లాపుకుంటున్న ఆ స్వాహాస్వాములు, ఆ వాహినీదారి పెద్దమనుషులు, నంగనాచి మొక్కులు మొక్కుకునేవారికి, మాతిప్పలు మరచి వాళ్లకోసం వరం లిచ్చేస్తున్నావు గదయ్యా! మరింకెట్లా స్వామీ ఈ పాడు భూలోకమిచ్చాడ బతికేది! పలుకవేమి పరమేశ్వరా!

పాపం, నా భక్తులున్నారే, వాళ్ళ అభంశుభం తెలియని అమాయకులు స్వామీ! నేనుపడే అవస్థలు వాళ్ళకేమి తెలుసు? వాళ్ళకేను జగజ్జననిని, కల్పవల్లి నని, కరుణామూర్తినని, అమ్మలగన్న యమ్మనని, ముగురమ్మల మూలపుటమ్మ నని, వాల పెద్దమ్మనని నాకు పొగిలిపడి మొక్కుతాను, పొర్లింగదండి పడుచు కుంటారు; తమ కోర్కెలు తీర్చుమని వేడుతారు; తమ కష్టాలు కడతేర్చమని ప్రాధేయపడతారు; తమ కామితార్థాలీడేర్చమని అంజలిఘటిస్తారు. కాని పాపం, వాళ్ళకు నా అలయంలో కనీస సౌకర్యాలైనా కల్పించలేని అసహాయస్థితిలో వున్నాను నాథా! రోజూ రెండువందలమంది భక్తులు వస్తారు. శుక్రవారం నాడైతే రెండువేలమందిదాకా వస్తారు. కొందరు దెయ్యాలు భూతాలంటూ రోజుల తరబడి నా ఆలయ ప్రాంగణంలోనే వుంటారు. కనీసం వాళ్ళకొక ధర్మసత్రమైనా కట్టించలేకున్నాను స్వామీ! తిరుమల తిరుపతి దేవస్థానం వారొక ధర్మసత్రం కట్టించారు. కాని అదింతదాకా తలుపులు తెరవనే లేదు. ఈ గ్రామానికి సత్రాలున్నాయి గానీ, అయ్యో! దుర్భర మనుకోండి!

అసలు దేవాలయమే శుభ్రంగా లేదు. ఎక్కడచూసినా చెత్త కుప్పలే. మురికి గుంటలే! ఎన్నేళ్ళయిందో స్వామీ ఈ ఆలయం నిర్మించి! దీన్ని బాగుచేయించాలను కున్న మానవుడేలేడు. ధర్మకర్తలంట ఎందరో వస్తున్నారు, పోతున్నారు. ఆ శేదో దేవేంద్ర పదవైనట్లు, దానికోసం ఈ రాజకీయ మ్మన్యులు ఒకరిపైనొకరు పోటీలుపడ్తున్నారు; కానీ నా ఆలయం గూర్చి పట్టించుకుని తీరుస్తామనుకున్న వారు ఒక్కరు లేరు.

అయ్యో! ఏమిటలా మొహం మాడ్చుకొంటున్నారు స్వామీ! నేనిపోదెంతా డబ్బు యివ్వమని ప్రాధేయపడలేదనుకుంటున్నారా! శివశివా! నేను పెద్దలు యాచకు రాలేదు నాథా! నిధర్మానికింకా అంతగతి పట్టలేదు నాథా! ఈ మానవాధములు ఎంత కాజేసినా, నా భక్తులు నాకు ఏటా యిచ్చే కానుకలు, చెల్లించే ముడుపులే దాదాపు నాలుగు లక్షలు వస్తాయి. డబ్బుకు కొరతలేదు సదాశివా! కాని నా డబ్బు నా సౌకర్యానికి వెచ్చించి నా చెంతనుండే శ్రద్ధ కనబరచడంలేదు హారిశా! అయనెవరో-ఎగ్జిక్యూటివ్ ఆఫీసరట. ఆ మహానుభావుడు ఒక్క సంవత్సరంగా లేడు. ఆయన నా దొక్కడుంటే, ఎంత చెడ్డ నా ఆలనా పాలనా, నా బాగోగులు, నామంచి చెడులు కావలెంతా చూసేవాడు; గుడ్డిలో మెల్లగానైనా సాగేది నా జీవితం. మరి ఈ భూలోక ప్రభువర్యులెందుకు నామీద ఎందుకు దయగల్లరో. నా కొక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునెందుకు పంపించరో తెలియరావడంలేదు చంద్రశేఖరా!

స్వామీ! నీలకంఠా, విరూపాక్షా, విశ్వనాథా! భూలోకంలో నీ పత్నినై నేను పడ్తున్న అతిబాధలు నీకిక నైనా కనిపించవేమి ప్రభూ! దేవ దేవా! నా మొరాలకించి నన్ను కాపాడు నాథా! శంకరా! శివశంకరా! అభయం కరా! పాహిమాం, పాహిమాం, పాహి!

మాకూ ఉన్నాయి స్వగతాలు!

నన్ను పలకరించింది. "కామాక్షీ! అజన్నవాడలో ఏవెట్లున్నావు? నీయోగక్షేమములేమి? నీకష్టసుఖములేమి? నీ బాగోగులేమి?" అని నోరు తెరచి విచారించి ఊరడించిన పాపానపోయావా పాపవినాశా. అన్నపూర్ణ. ఆ గంగి నెత్తినెక్కి అడుతుంటే, ఇక ఈ కామాక్షి మనసులో మెదులుతుందా స్వామీ!

అయ్యో నాథా! ఏమని చెప్పేది స్వామీ నాబాధ! ఇదేదో అలయమని నన్నిక్కడ దిగవిడిచివెళ్ళావు. ఈ మానవులు నన్ను నిత్యం దీపధూప నైవేద్యాలతో ఆరాధించుకొంటారని ఊరించిచెప్పావు. వెయ్యి ఎకరాల ఆస్తివుందని ఆశలురేకెత్తించి వెళ్ళావు. రోజూ వందలసంఖ్యలో భక్తులు వస్తు భజించి పోతారని నమ్మబలికి పోయావు! వర్రాలు వెలవస్తాయన్నావు; పండుగలు జరుగుతాయన్నావు: ఉత్సవాలు వేడుకలు కొలువుదీరుతాయన్నావు. పట్టుపీతాంబరాలు, విలువైన ఆభరణాలు, నిత్య పూజలు జరిపే వారిని ఆధరపు ముడుపుకట్టిన వేగంగా బలిచే మహిమను వదిలి...

అమ్మకమునకు

నెల్లూరు టౌనులోని బృందావనంలో అన్నివసతులు కలిగియున్న డాబా యిల్లు అమ్మబడును. కావలసినవారు యీ క్రింది అడ్రసుగల వారితో సంప్రదించవచ్చును.

బి. కుప్పురామయ్య
15/106 గోటూరువారి వీధి
బృందావనం, నెల్లూరు

ఖర్రె, దూడ, పోయినవి

2-3-83 బుధవారం పల్లి, పల్లి, తోక మధ్యరంగుగల రెండు ఈత ఖర్రె 2 మాసముల కర్ర దూడ మాయింటి నుండి తప్పించుకొని పోయినవి. ఎవరేని పోయిన తెలిపినవారికి ధన్యవాదములు అర్పించుటయే కాక తగిన బహుమానము ఇవ్వబడును.

ఇట్లు,
అన్నమూరు సుబ్బరామయ్య
శ్రీ రాధాకృష్ణ వ్యవసాయ డిపో
పొగతోట, నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

గూళ్ళలోవున్న శివారెడ్డి పద్యాలు

ప్రమరత్నెంది వేయిపద్యాలు మాత్రమ్మె
యింతమించు యింక యిరువదైదు
గ్రుడ్లుమిటకరిత్తు గూళ్లల్లోవున్నాయి
కైతకలోకపైలు కిరిపక్షి!

అతగమంతుకొప్తె మైశ్వర్యము వ్వెరు
కలిగివోరుకార్త కమదెరిస్తె
ఈ వ్వులు దెంతరోని అప్పల్లోకొస్తాయి
పుత్రకాలు, కవిని పుంజుకుంటు!

మందుప్రక్క మొట్టమొదటిపేజిలోకె
తమ్ముగూర్చిప్రాస్త తరతరాల
పేరునిలచిపోద్దు పెద్దమొత్తమునాడు
దింపిపోతెరాదు మంచి నాన్న!

కూడగట్టుకొండి కోట్లాది ద్రవ్యాన్ని
చేమకోంతిజల్ని చెడ్డగాడు
కాని, మంచివనికి కాటుపోవచ్చుంతే
మెం డికోప్తె కేశవు కుంటిరొడ్డి!

సైకిలంటెజాకు దీకాను, తలనాటి
మంత్రివర్గమంది మంటనాకు
పొమ్మిలెట్టు? తలపోతి రామారావు
కాక్రయాత్తె కవిత అర్థమందు!

పవిత్రమాలినోరు సైహితగారగాదు
ప్రతితెపాడరేదు బ్రమ్మదేవు
కట్టకవులంట్లి పుట్టుదారిద్ర్యాన్ని
అంటగట్టినాడు కొంటెబ్రమ్మ!

వి. ఆర్. కాలేజి అష్టావధానం

అష్టావధానమంటే
యిష్టము యిచ్చినవారికింతోఅంతో
మాష్టర్ల పిలుపురాలా
దృష్టిలో కవిళ్ల ఎంత దురదృష్టమురా!

అయ్యా ఓయి వరాలా!
నియ్యాఅవధానమునకు నేమురాల, త
ప్పియ్యరి నియ్యాడిదే
హొయ్యేదేమంది రాకపోతేయాడా?

ఓలేవల్లి

ముక్కుకు మాటేగకోతే
భక్కులు పెక్కందు పకవినేకా ముసపే,
ఎక్కడ స్థానమురుండికి
యిక్కలికాలంలో యిప్పుడిపోల్లో?

ఛేర్మెను బాలచెన్నయ్య

బాగా శాగా నేను బాలచెన్నయగార్ని
గూర్చి కిక్ల పారిగుడిగాలు
తెలిపిరేట్లు అన్నిలోకాల తిరిగాక
మనవిలేత్ర తిరిగి మళ్ళివత్తు!

కస్తూరిదేవి విద్యాలయం

వరుసహినుతిది బాడిపోగానిక్షు
కాలికంతు, ఉల్లా కాలికిను,
రెడ్డి రోడ్డు వీరు రెండేళ్ళకాలంతి
యింతలోనె రాదు ఏమిగాదు!

ఆనం రామనారాయణరెడ్డి

గ్రామ పుత్రుడైన గుతకాయి రామనా
రాయణ రెడ్డి, కవిత రాతకియం
అవసరం పూరకంటుంది పైపై
అన్న గ్రాము తీతిరందరోకట!

కావలి నీటికరువు

(5 వ పేజి తరువాత)

వివాదాలు- వీటితో కౌన్సిల్ సభ్యులు కాలక్షేపం చేస్తున్నారే తప్ప, టౌను ప్రజల పరిశుభ్ర నీటిని సమకూర్చేపని పట్టించుకొనకపోవడం పెద్ద ఆశ్చర్యం కలిగిస్తుంది.

టౌనులో మంచినీటి ఎద్దడి విషయమై ఈ విలేఖరి మునిసిపల్ కమీషనర్ శ్రీ శ్రీనివాసవల్లూరయ్య్ అడిగితే నీటిసరఫరాచేయడానికి రెండు ట్యాంకర్లు సిద్ధంగావున్నాయని, వాటిద్వారా పట్టణం అంతటా నీరు సప్లై చేస్తామని అన్నారు. కనీసం పట్టణంలో బోరు పంపుల నీరు ఇంకా తక్కువ మాత్రంగానే వున్నాయి. మరి ఇక ఏవిధంగా ప్రజలకు నీరుసెప్పారో తెలియదు. మైకుచవరంలో నిర్మించబోయే కలగోళ్ళ డాము మునిసిపాలిటీ స్వాధీనం చేసుకోడానికి అనుమతిస్తే వైకుంఠపురం, జిల్లాలోకెల్ల నీరు సరఫరాచేయడం వీలవుతుందని ఆయన చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ పి. వెంగళ్రావు ఇటీవల టౌనులో పాదయాత్ర చేసినప్పుడు మంచినీటివసతి కల్పించాల్సిందిగా పౌరులు ఆయనకు విజ్ఞప్తులు చేశారు. మరి ఆయన ఈవిషయంలో ఎంతవరకు కృషి చేసి, కావలివాసులకు నీటికష్టము తీరుస్తారో చూడాలి. ఏమైనా కావలికి ఈ వేసవి గడ్డుకాలంగానే వుండబోతోంది.

—కావలి విలేఖరి

పంచాంగం

నిజ ఫాల్గుణమాసము

మార్చి 15 తేది మొదలు ఏప్రిల్ 13 తేది వరకు నిజఫాల్గుణ మాసము.

ముహూర్తములు

మార్చి 16, 17, 20, 21, 23 తేదులలో సకల శుభకార్యములు చేయవచ్చును

మార్చి తిథులు

12 శని త్రయోదశి రా. 7-10 గం.వ.
13 ఆది చతుర్దశి రా. 9-16 గం. వ.
14 సోమ అమావాస్య రా. 10-28 గం. వ.
15 మంగళ నిజ ఫాల్గుణశుద్ధ పాడ్యమి రా. 11-06 గం. వ.
16 బుధ విదియ రా. 11-26 గం.వ.
17 గురు తదియ రా. 10-58 గం.వ.
18 శుక్ర చవితి రా. 10-33 గం. వ.

—తిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

విజి వాచ్ ఏజన్సీస్

చినాకిని మాసర్ మార్కెట్, నెల్లూరు.

కంపెనీ ధరలకన్నా తక్కువే. మా గడియారాల కొనుగోలుతో ఒక రూపాయి విలువైన ఫ్రీ గిఫ్ట్ కార్డు ఇవ్వబడుతుంది. ఒక సంవత్సర కాలం వారంటీ మా గడియారాలపైన మీరు రిపేరుకు ఇచ్చే ఛార్జి సదుపాయం కల్గించబడుతుంది.

ఆఫర్: మొదటిగా చేసిన ఆర్డర్లకు 31-3-83

ఫోన్: 4234.

కృష్ణ స్టూడియో ఎప్పటికో!

మొన్న సంక్రాంతికి హైదరాబాద్‌లో పద్మాలయ స్టూడియో ప్రారంభమవుతుందని హీరో కృష్ణ మొదట్లో అన్నారు. కాని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు సహకరించకపోవడంవల్ల ఉగాదికి అవుతుందేమోనని నిర్మాత హనుమంతరావు చెప్పారు. కాని ఇప్పటికీ కూడా జరిగేట్టులేదు. ఎందుకంటే ఇప్పటికే నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు ఖర్చుచేసినా, ఎలక్ట్రిసిటీ బోర్డువారు కరెంటు సప్లయివ్వడంలేదు.

మనం చిన్నపిల్లలకు 'ఏహూ ఏహూ ఎందుకొచ్చావ్' అని కథచెప్తాము అలాగుంది ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు వ్యవహారం. ఎందుకివ్వలేదయ్యా అంటే ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు కోటిరూపాయల డిపాజిట్ కట్టలేదు. కడితే ఇస్తామన్నారు. ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారినడిగితే మాట్లాడరు. పైగా నిర్మాణం ఆపేయండి అని కూడా అన్నారట.

ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరుగా వున్న ఎస్. కె. మురళీధరరావు ఫిలిం పరిశ్రమకు ఎంతో మేలుచేకూర్చాలనుకున్నానని ఆనాడు మద్రాసులో పాత్రికేయుల సమావేశంలో అన్నారు కూడా. ఆయన మాటల్నిబట్టి ఏదో చేస్తారనుకున్నాం. ఇదంతా భవనం వెంకట్రామ్ ప్రభుత్వ కాలంలోమాట!

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేషన్లను రద్దుచేసింది. ఆ మేనేజింగ్ డైరెక్టరు మురళీధరరావు అంతకుముందు హౌసింగ్‌బోర్డు అధికారిగా వుండగా, స్థలసేకరణలో అవకతవకలు జరిగాయని సస్పెండ్ చేశారు!

ఇప్పుడు ఫిలిండెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూడా ముఖ్యమంత్రిగారి సమాచారశాఖలోనే కలిసింది. నటుడైన ముఖ్యమంత్రికి సినిమారంగం సమస్యలు బాగా తెలుసుకాబట్టి జాప్యం జరగదని ఆశిద్దాం.

★ బ్రహ్మానందరావు ★

తెలుగులో భాగ్యరాజా

భాగ్యరాజా తమిళ చిత్రరంగంలో దాసరి నారాయణరావు లాంటివాడు అయనే కథ మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం. [illegible] హీరో వేషాలుకూడా వేస్తుంటాడు. ఆయన అసలు తెలుగువాడే ఐనా తమిళనాడులో స్థిరపడిన కుటుంబంలోని వ్యక్తి. భాగ్యరాజా సినిమాల్లో నటించే లావణ్య అనే తెలుగు అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. భాగ్యరాజా ఆమె మాట జవదాటడు.

భాగ్యరాజా చరిత్ర అది. ఆయన హీరోగా 'డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్' అనే తమిళచిత్రం ఇప్పుడు తమిళనాడులో విజయవంతంగా ప్రదర్శింపబడుతూంది. ఆ చిత్రాన్ని తెలుగులోకి డబ్ చేస్తున్నారు. డబ్బింగ్ చేసినతర్వాత చిత్రంతో క్రొత్తగా

—తరువాయి 10 వ పేజీ

విజయశాంతికి ఎంతకష్టం!

విజయశాంతి ఇప్పుడిప్పుడే కథానాయికగా రాణిస్తూంది. ఈనాటి స్పీడ్ యుగంలో ఎవరు ఎంతకాలం హీరోయిన్‌గా ఉంటారో చెప్పలేంకదా! అందుకని కాలం కలిసొచ్చినప్పుడే ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని కాపాడుకోవాలి. అందులోనూ ఆడవాళ్ళ విషయం మరీ జాగ్రత్తపడాలి. ఎందుకంటే నాయికలు సినిమా ఛాన్సులు రాగానే ఒళ్ళు లావెక్కిపోతుంది. లావైన తర్వాత తగ్గించే దానికన్నా ముందునుంచే జాగ్రత్తపడుతూంది విజయశాంతి.

ఆమె ఉదయంపూట ఒక్క దోసె మాత్రమే తింటుందట. మళ్ళీ రాత్రికి రెండు బ్రెడ్ ముక్కలు. ఈ మధ్యన మధ్యాహ్నం మాత్రం భారీగా భోంచేస్తుందట. అంటే తిండి తినకుండా ఒళ్ళు కాపాడుకుంటూంది. పాపం విజయశాంతి!

తెరపై నెహ్రూ

రిచర్డ్ అటెన్‌బరో "గాంధీ" చిత్రాన్ని నిర్మించాక మన ప్రభుత్వ సహకారంతో, అలాగే భారత రష్యాదేశాలు సంయుక్తంగా 'నెహ్రూ' చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. మనదేశంతరఫున శ్యాంబెనిగల్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

ఈచిత్రంలో నెహ్రూ వ్యక్తిత్వాన్ని మనం వినవచ్చు. ఆయన ఉపన్యాసాల సౌండ్‌ట్రాక్స్‌ను [illegible] ఇదివరకే. చండీఘర్‌లో ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ జరుగుతూంది.

ప్రశ్నలు-జవాబులు

పి. గిరిధర్ నెల్లూరు

పూర్ణిమా జయరాం, సుహాసినిలకు తెలుగువచ్చునా? వాళ్ళ అడ్రసులు?

• ఇద్దరికీ తెలుగురాదు. మీరు ఉత్తరాలురాసినా సమాధానాలు రావు [illegible]?

టి.ఎస్.మురళీకృష్ణ నాయుడుపేట

(i) మనచిత్రాల్లో కోర్టు వచ్చినప్పుడల్లా దేవునిపేర ప్రమాణంచేసి చెప్పినా అవంతా అబద్ధంలని లాయర్లు వాదిస్తారు, ఇక ప్రమాణాలెందుకు?

• కోర్టులో చెప్పేవన్నీ నిజాలుకావని వకీళ్ళకుకూడా తెలుసు. ప్రమాణం చేయటం సాంప్రదాయం. అంతేకాని కనిపించని దేవునిసాక్షిగా చెప్పేదంతా నిజమైతే ఇక చెప్పుకోవలసిందేముంది.

> ప్రశ్నలు
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి
>
> Kolanu BramhanandaRao
> 20, Doraiswami Gramani Street,
> MADRAS-600026.

(ii) సుజాతకు తెలుగువచ్చునా? ఆమె ఉచ్చారణఅంతా సరిగా మాట్లాడినట్లే వుంటుందికదూ?

• సుజాత కొద్దికొద్దిగా తెలుగునేర్చుకొంటుంది. కొన్నిచిత్రాల్లో ఆమె ఒరిజినల్‌వాయిస్‌వున్నా, ఎక్కువ చిత్రాల్లో సరిత స్వరాన్నిచ్చింది.

ఎ. ఏడుకొండలు తమ్మినపట్నం

తెలుగులో తొలి టాకీచిత్రం ఏది?


• హెచ్. ఎం. రెడ్డి దర్శకత్వంలో వచ్చిన 'భక్తప్రహ్లాద' చిత్రం.



ప్రగతిపథంలో పైపైకి

తొమ్మిదవ ఆసియా క్రీడలను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రపంచమంతా భారతదేశాన్ని అభినందించింది.

స్టేడియములను అతి తక్కువ కాలంలో నిర్మించాము. దేశ విదేశాలలో అనేక కోట్ల ఇళ్ళలో ప్రజలు రంగుల టెలివిజన్‌లో ఈ క్రీడలను సాక్షాత్తు అవి జరుగుతుండగా చూశారు. కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ ఎక్స్చేంజిలు, మైక్రోవేవ్, ఉపగ్రహాలను చక్కగా వినియోగించి విస్తృతమైన సౌకర్యాలను కలిగించాము.






ఐకమత్యమే మహాబలం, కష్టపడే అన్నదానికి ఇది ఒక మచ్చుతునక.

ఇదే ఉత్సాహంతో కృషి చేస్తే దేశాభివృద్ధికి చెందిన ఇతర రంగాలలో ఇదే విధంగా విజయాన్ని సాధించగలం.

దేశాన్ని పటిష్ఠం చేసేందుకు మనమందరం చేతులు కలుపుదాం

davp 82/575



కావలి డి. ము. కోర్టులో

E. P. 224/81. O. S. 451/80

బిజ్జా శివ సుబ్బారెడ్డి —వాది/DHR
గోళ్ల మల్లయ్య —ప్రతివాది/JDB

యీ క్రింది కనుపరచిన ప్రతివాదికి చెందిన స్థిరాస్తిని 18-4-83 తేది పై కోర్టులో పగలు 11 గంటలనుండి 5 గంటల లోపల బహిరంగముగా వేలం వేయబడును.

1. పట్టానెం 557, సర్వే నెం 398 పూర్తి విస్తీర్ణం: య, 8-28 ట్లు, అను భవ విస్తీర్ణం: య. 1-00 ట్లు. లేక 0-405 హెక్టారులు మెట్ట;

హద్దులు: తూ. ఉప్పుటూరి వెంకయ్య పలి మల్లమ్మగార్ల భూములు; ద. గోళ్ల వెంకయ్య భూమి. ప డొంక. ఉ. నార సరం పోవు డొంక.

వాదివిలువ రు. 3000/-
అమీనా విలువ రూ. 4000/-

2. పట్టా నెం. 302 సర్వే నెం. 414/5 పూర్తి విస్తీర్ణం, య1-94 ట్లు అనుభవ విస్తీర్ణం: య 0-80 ట్లు లేక 0-324 హెక్టారులు మెట్ట.

హద్దులు: తూ. గోళ్ల లక్ష్మమ్మభూమి ద. పొదిలేటి మల్లయ్య భూమి, ప. గోపం రామయ్య. మద్దులూరి మల్లమ్మ భూములు. ఉ. డొంక.

వాది విలువ రూ. 500/-
అమీనా విలువ రు. 1600/-

3. డోరు నెం. 4-114 గల మూడు అంకణముల లేక 20-07 చ. మీటర్లు మిద్దెయిల్లు ఆ యింటికి మూడు అంకణముల లేక 20-07 చ. మీటర్లుగల పంచ. ఆ ఇంటికి వెనుక మూడు అంకణముల లేక 20-07 చ. మీ. గల పంచ. ఆ దక్షిణ సంబంధించిన 20 అంకణముల లేక 143-786 చ. మీటర్లు గల ఖాళీస్థలము కలదు.

హద్దులు: తూ, కాకు వెంకయ్య ఇల్లు ద. గోళ్ల వెంకయ్య ఇలు, ప. ఇంకా తుంకటూరార్యులు. గోళ్ల మల్లయ్యగారి స్థలం ఉ. కాకు వెంకయ్య ఖాళీస్థలము.

వాది విలువ రు. 7000/-
అమీనా విలువ రు 12000/-

4 మమూరు 30 అంకణములు లేక 217-079చ.మీటరుగల దొడ్డికలదు

హద్దులు: తూ. గోళ్ల మల్లయ్య, ద. దాదా శేషయ్య ప. అంకా వెంకటా చార్యులు, ఉ. బజారు.

వాది విలువ రు. 800/-
అమీనా విలువ రు. 3000/-

పై కన బరచిన స్థిరాస్తి నెల్లూరుజిల్లా కావలి తాలూకా కొండబిట్రగుంట గ్రామములో కలవు.

వేలం తాం దా 18-4-83 తేది.

వి. వి. నరసింహాచార్యులు,
అధ్యక్షులు

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా 40-00
ఆరునెలలకు „ 20-00

నెల్లూరు మునిసిపాలిటి
ఎరువుల వేలం

కృష్ణాపట్నంరోడ్డు, మరియు వరదూరు రోడ్డు డిపోలలో 1982 - 83 సంవత్సరము తయారుకాబడిన ఎరువు, మరియు ప్రగతినగర్‌లోని ఎరువుగుట్టలను తేది 25-3-83 మరియు 26-3-83 తేదీలలో వరుసగా పై డిపోల ఆవరణలో ఉదయం 9-00 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. సదరు వేలంలో పాల్గొనదలచిన వారు లాటు ఒకటింటికి రూ. 100-00 ధరావత్తు వేలం జరిగేముందు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. మిగతా వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

—కమీషనరు

గుంటూరు జిల్లాకోర్టులో
O. P. No. 71/83

కోట లక్ష్మినారాయణ సైః గః తల్లి కోట సరస్వతి —పిటీషనరు


పై సదరు పిటీషనరు తాలూకు కొరుమూమ వస్ డి॥ యిలాకా తింగంగుంట గ్రామం లోని పట్టా నెం 623, డి. నె 100 రు య 15-46 ట్లు మింజామలె య 3-18 ట్లు మాగాణిభూమిని విక్రయింపటకొరకు పర్మిషన్ యిప్పించమని పైనెంబరున పిటీషన్ దాఖలుచేయబడినది. గనుక యిందువిషయమై ఆక్షేపణ లున్నవారు 28-3-1983 తేదీనుదయం పగలు 11 గంటలకు ఖుద్దున గాని, వకీలుద్వారాగాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

—కర్లపూడి రాఘవరావు,
పిటీషనరు తరఫు అడ్వకేటు

నాయుడుపేటలో
ఇండ్ల ప్లాట్లు

చెక్‌పోస్టు సమీపమున జి. వ. హైస్కూలుకు ఎదురుగా ఇండ్లప్లాట్లు అమ్మబడును. నిర్మాణములో వున్న తాలూకా కార్యాలయభవన సముదాయము. ట్రావెలర్సుబంగళా, సినిమాహాల్సు హోటల్సు ఎన్నో సుందరభవనాలు అతిసమీపంలో వున్నవి. నాయుడుపేట పట్టణములో కెల్లా ఎంతో ఆహ్లాదకరమైన ఈప్రదేశములో మా వద్ద ఎందరో కొనివున్నారు. మీరుకూడా వెంటనే ఎందుకు కొనకూడదు?

ఇట్లు
దేవతా చెంచుశ్రీరాములు
నాయుడుపేట



బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి-నెల్లూరు
ఫోన్ : 4212

పవర్ లూమ్

(4 పేజి తరువాయి)

ఆ య్యా య టం. మొత్తం రు 36,56,622 లు ఖర్చు చేశారు. అంటే, ప్రభుత్వం మంజూరు చేసిన సొమ్మంతా మిల్లు నిర్మాణానికే ఖర్చైపోయిందన్నమాట.

ఆ తర్వాతేం జరిగిందంటే? మిల్లేమి సమగ్రమందరంగా తయారైంది: మూడు ముప్పాతికగామావుంది. కార్మికులు లేరు కారవలేదు, కాంట్రాక్టులకు అరువెలలు శిక్షణ యిచ్చి తయారుచేసుకున్నారు. అన్నీవున్నాయి, కానీ అయిదవవేతనం లేదన్నట్టయింది. మిల్లునిండా రూ వంద మరమగ్గాలు కనువిందుగావున్నా, వాటి నన్నిట్నీ పనిచేయించడం, లాభాలార్జించడం అంత తేలికైనపనికాదని తేలిపోయింది.

1981 జనవరి లో మిల్లు పని చేయడం మొదలుపెట్టింది. వంద మగ్గాలకుగాను ఐదంటే ఐదే మగ్గాలు పనిచేశాయి; మిగతా 95 మగ్గాలూ నిద్రపోయాయి. దాదాపు ఒకటన్నర సంవత్సరం అట్లా కుంటుతూ కూలుతూ నడిచింది మిల్లు. 1982 జూలైలో మరి ఏడుమగ్గాలు కదిలాయి- మొత్తం 12 అయ్యాయి. అప్పట్నుంచి నెం నెలా కొన్ని మగ్గాలకు కావలిమోచనం జరుగుతూ వచ్చింది. ఆగస్టులో 17, సెప్టెంబరులో 22, అక్టోబరులో 32, నవంబరులో 48 అయ్యాయి. డిసెంబరులోనూ 48 మగ్గాలు పనిచేశాయి. అంతలో మూడుమగ్గాలకు ఇబ్బందొచ్చింది 1983 జనవరినుంచి 45మగ్గాలేపని చేస్తున్నాయి; మిగిలిన 55 మగ్గాలు దుమ్ము కొట్టుకుంటూ తీగులుగా మారుతున్నాయి.

–ఇదీ మన పవర్‌లూమ్‌మిల్లు పరిస్థితి. ఈమిల్లుఇప్పుడు మాంద్యస్థితిలో తెన్నె. అన్నీ మగ్గాలూ పనిచేసేట్టు చేయాలంటే పది లక్షలు కావాలట. ఎక్కడినుంచివస్తాయి పదిలక్షలు? కాంట్రాకులు బిధులక్రింద యిచ్చేదబ్బేమో యిచ్చారు. ఇక అప్పు వప్పాతీసుకరావాలి అంటే కో. సెంట్రల్ బ్యాంకును అడిగి లేద పి చుకునా రట. ఇప్పుడు సి. డి. సెంట్రల్ బ్యాంకు ఇ క్కినిమెనా అప్పుతిస్తారేమోనని ప్రయత్నిస్తున్నారు. వాళ్లుయిస్తేసరి; లేకపోతే మిల్లు గతి యింతే!

మిల్లుకు తేలిక్రిందా పోస్తుంది. అన్ని మగ్గాలూ మగ్గా కదిలే నెలకు 1 75 000 మీటరు గుడ్డ ఉత్పత్తి అవుతుంది. అరవయ్యో నెంబరునుంచి అరవయ్యో నంబరుదాకా గుడ్డలు నేయడానికి అవకాశంవుంది కాంట్రాక్టులు కొంటారా, మన పొదా సంగం చేతగ్గలేగనకెలే వాలా సంవిరకం గుడ్డ నే చేసే వాళ్ళు కాంట్రాక్టులకు అది వృత్తి గాదు. పైగా ఎక్కడినించో వచ్చిన వాళ్ళు. కార్మికశిక్షణాకాలంలో నెలకు రు 82 లు యిస్తున్నారు; అంతాని ప్రతి నెలా రావికి వత్తులమంటి 'భగదం' చెలిస్తున్నారు. మిలుపనిస్తుంటే రోజుకు రు 12 లు వేతనం అట "మాకు ఉచితంగా ఏమీ యివ్వనక్కరేదు; పనిమాత్రం చూపించండి" అని వాళ్ళంటున్నారు. యాజమాన్యం ఆసికూడా చేయలేకుండా వుంది అసలు మిలుపు మాత్రమే ఎప ఒక పుట్టినిబిడ్డలా, వెక్కివెక్కి యేడ్చేట్టున్న డ్డుంది దానిమీద ఎవరికీ శ్రద్ధలేదు; దాన్ని సాగురాదానికే దృష్టి లేదు.

ముప్పయి అయిదు అక్షల మీటర్ల గుడ్డ ఉత్పత్తి అయివుండాలి. కానీ యిప్పటికి మిల్లులో నేసిన మొత్తంగుడ్డ ఎంతో తెలుసా? 54,060 మీటర్లు. అంటే రెండేళ్ళలో జరిగింది పదిరోజుల పని మాత్రమే. ఇది ... విషయం ఇది. పైగా ఆ గుడ్డ కూడా ఏమంత బాగాలేదు. కాంట్రాక్టులు చేతయి చేతగాక నేస్తున్నట్టున్నారు: గుడ్డ ఎక్కడ ఐట్టినా తెరతెరలుగా వస్తుంది.

పవర్‌లూమ్‌ను బాగుపర్చాలంటే, వెంటనే పదిలక్షలు మంజూరు చేయడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానంగలిగిన మాస్టర్ వీవర్‌ను అక్కడనియమించాలి అన్నిమర మగ్గాలు కదలండే మిల్లు బాగు పడదు లాభాలురావు. వందమగ్గాలూ పనిచేయనంతకాలం, మిల్లు కావగ్రస్తంగా వుండక తప్పదు.

○ ○ ○

ఇకపోతే, హీట్‌సెట్టింగ్ ప్లాంట్- దీని పరిస్థితి మరీఘోరంగా వుంది. 1980 ఫిబ్రవరి 17 తేదీన అప్పటి మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి పునాదిరాయి వేసిన ఈ మిల్లు, మూడేళ్ళయినా యింకా ... ! ... సిద్ధమైంది: లోపలికి వెళ్ళిచూస్తే పెట్టెల్లో యంత్రాలుగిం్రాలు భద్రంగా దించిపెట్టి వున్న దృశ్యం కనబడుంది అంతే; ఆ పెట్టెలి మూత తెరిపించాలనిపించేడే.

సిజానికి చాలా ఉపయుక్తమైన పరిశ్రమ ఇది. మరమగ్గాలనో చేతిమగ్గాలనో నేసిన గుడ్డల్ని ఇది బాగా ప్రాసెస్‌చేసి నిల్వగట్టదనాన్ని తయారు చేస్తుంది. ఇంకా రంగు అద్దం ... వుంటుంది. ఒకవేళ ఈ పరిశ్రమలు మనరీతిలో ..., ప్రాడు వారు లోమాత్రమే అక్కడ తయారైన గుడ్డిమాస్తే ఇది నేతగుడ్డేనా అనిపిస్తుంది. అంత ..., మెత్తటిగా, అర్ధ తీయంగా తయారవుతున్నాయి గుడ్డ....

ఒకవిధంగా దీన్ని పవర్‌లూమ్‌మిలుకు అనుబంధ పరిశ్రమ అనుకోవచ్చు. దీన్ని స్థాపించిదానికూడా నె వీవర్స్ పర్వీస్ లో ఆపరేటివ్ సొసైటీ యాజమాన్యాన్ని! సెంటర్ ... జిల్లా చేనేతమగ్గాలమీదా తయారయ్యే గుడ్డను ఈ హీట్‌సెట్టింగ్‌ప్లాంట్‌లో ప్రాసెస్‌చేయించాలన్నది సంకల్పం.

ప కల మెతే బాగానేవుందిగానీ, మరి ఇది ఎలపనిచెయ్యట్టేదు? 63 లక్షలా 52 వేలరూపాయలు కావాలనా కు అందులో కలపనిర్మాణానికి 12 లక్షలా 17వేలు; ప్లాంట్, యంత్రా పరికరా లకు 48 లక్షలా 40 వేలు; ఆఫీసుఖర్చు 3 లక్షలు అన్నారు. ప్రభుత్వం పే ఋణం క్రింద 60 లక్షలు ఇవ్వడానికి అంగీకరించి 18 లక్షలా 86 ... వన విడుదల చేసింది; 34 లక్షల 81 వేల ... తెప్పించారు. ఇక ... డయింగ్ మెషీను రావాలి, అది 7 లక్షలా 40 వేలవుతుంట.

ట్రాన్స్‌ఫార్మరు, బాయిలర్ హౌస్ కావాలి: అని కట్టుకొన్నకర్మాగారం ... ప్రారంభం కావడం జరగాలి; ప్యాక్టరీ ... కావాలి; ... లైన్ వేయాల్సివున్నది; ఆ తర్వాతయంత్రాలను అమర్చాలి. ఇదంతా జరగాలంటే ఇంకా కనీసం 22 లక్షలైనా ఫండాలి ఇవన్నీ ... పాటు సాంకేతిక ... ఫ్యాక్టరీ అమర్చాలి. ...

ఇది పూర్తయి పనిచేయడం ప్రారంభిస్తే, రోజుకు 12 వేల మీటర్లగుడ్డను ప్రాసెస్ చేస్తుందట 'ప్రాసెస్' చేయడమంటే, పాదాగుడ్డను బ్లీచింగ్, మెర్సెరైజింగ్ డయింగ్, ప్రింటింగ్, ఫినిషింగ్ చేయడమన్నమాట. ఇవన్నీ జరిగిన తర్వాత అది నేతగుడ్డ అనిపించనంత అందంగా తయారవుతుంది.

ఈ ఫ్యాక్టరీ 168 గ్యారంటు, 35 మంది ఉద్యోగులకు ఉపాధిలభిస్తుంది ఇదే ... కాంట్రాక్టుల ఇద్దరికం తప్పలేదు 30 ... ఈ మిల్లు నిర్మిస్తుంది: 68 మందికి శిక్షణ యిస్తుంది. ... వాళ్ళను ... "... ధరణం" చెల్లించాలి. ... ప్రస్తుతం ... యిప్పటికి ... 84 వేలు ఖర్చు య్యాయంటే, ఇది ఎంతభారమోచూడండి. కాబట్టి ఫ్యాక్టరీకి త్వరగా నిధులు మంజూరయి పని ప్రారంభం కాకపోతే, ఈ కాంట్రాక్టులకు చెడ్డ రైటో యేట్టుంది. పోతే, రెండేళ్లుగా యంత్రాలన్నీ మూలపడివున్నాయంటే ఇవి ... చూడండి.

జిల్లాలో నేతపరిశ్రమను ఎంతగానో అభివృద్ధి చేయగల్గిన ఈ రెండు పరిశ్రమలు యిట్లా దీనావస్థలో పడివున్నాయంటే, ఇది మన దౌర్భాగ్యం అనుకోవలసిందే. ఎవర్ని నిందించి లాభంలేదు. ఏ ముప్పయిలక్షలో వుంటే, ఈ రెండు పరిశ్రమలూ మూడుపువ్వులారు అరు కాయలు అవుతాయి. ... 30 లక్షలు- ... బంగారం లాంటి పరిశ్రమలు మూలపడేకారంటే, ... కిగురేకు ... ?

— మా ప్రత్యేక విలేకరి

సినిమా

(9వ పేజీ తరువాయి)

ఒకపాటను పెడుతున్నారు. మూలచిత్రానికి ... అని ... భాగ్యరాజా చేతనే ...!

... రంగులో ... చిత్రాలు ... కొన్ని ... కూడా ... హీరోగా తెలుగు ప్రేక్షకులావరిచే ఆయన ... తెలుగు ... !

మోహన్‌బాబు దశ!

రాజకీయ రంగంలో ఎవరు ... సినిమారంగం ... కుమార్ ... మోహన్‌బాబు ... కుమార్ రిసార్ట్స్ ... మోహన్‌బాబు ... కుమార్‌కు ...!

... కుమార్‌కు. మోహన్ బాబుకు పడదు. ఆ తర్వాత కుమార్ నిర్మించిన చిత్రాల్లో మోహన్‌బాబు చేయలేదు ... నిర్మించిన చిత్రాలు పడిపడగా దెబ్బతిన్నాయి.

మోహన్‌బాబు చిత్రనిర్మాతలో ... 'కేష్ ...' ... టి. వి. ... చిత్రానికి మోహన్‌బాబు హీరో!

ఎటికైనా ... !

ఉదయగిరి రాగిగనులు

(2 వ పేజీ కొరవ)

the country to the west of Gurmanipenta and towards the range of mountains which run from south to north from Udayagirj, the source from whence the specimens now lying on or near the surface might be discovered, and then mining operations if carried on under skilful superintendance might be attended with success.

ఇదీ పింఛ్‌ అభిప్రాయం

ఇదే ఎంతో ఆకావహంగా ధ్వనించే ఈ అభిప్రాయానికి ఉపక్రమికగా కొన్ని వైఫల్యాలమకూడావెప్పి హెచ్చరించక పోతే ఈ వ్యాపారవేత్త. గరిమెనపెంట ప్రాంతాల్లో ప్రజలు ఈ రాగిగనులను గూర్చి, తమ ఆతమశ్రాతలు అర్పించి వాటిని కాపాడుకొనుటకై వెప్పకు వేకథలు, వాటికితోడు ఆ ప్రాంతాల్లో ఎక్కడండిశే అక్కడ కుప్పతిప్పలుగా రాగిరాయి దొరకటం- వీటివల్ల చాలామంది ఇంగ్లీసు వ్యాపారులకు ఈ గనులమీద కన్ను పడిందని అయనరాకాడు. అవలు ఉదయగిరి రాగిగనులమీద 1803 లో జిల్లా కలెక్టరు ట్రూవెర్ప్ ప్రభుత్వానికి విపేదిక పంపడానికి కారణంకూడా ఈవ్యాపారులే! కెప్టెన్ అష్టన్ (Captain Ashton) అనే పారిశ్రామికవేత్త ఎర్రవల్లి గరిమెన పెంట ప్రాంతాల్లో రాగిగనుల త్రవ్వకాలకు అనుమతించాల్సిందిగా ప్రభుత్వానికి పెట్టుకొన్న దరఖాస్తువాదనే కలెక్టరు విదేదిగ తయారైంది తిర్వాత అష్టనకు ప్రభుత్వం అనుమతి యివ్వకపడమూ జరిగింది; అయిన వేతులు కాల్చుకోవడమూ జరిగింది.

ఉదయగిరి రాగిగనులంకోవం ఆకపడి పర్వతాకమైహోగవ ఇంగ్లీసు వ్యాపార వేత్తల్లో కెప్టన్ కెర్ (Captain Kerr) ఫాండ్ క్లెయిర్ (Mr. Fond Clair) ముఖ్యులు. ఈ ముగ్గురూ వా వు దె ల్ల తిన్నా, ఇంగ్లీసువ్యాపారవేత్తలకు ఉదయగిరి రాగిగనులమీద మోజు పోలేదు. కొన్నాళ్ళ తర్వాత మిస్టర్ హార్ట్ (Mr. Hart) అనే వ్యాపారి ఈ రాగిగనుల కోసం లక్షరూపాయలంకు పైగా ధారపోశాడు; కానీ అయినకకూ వారిగతే పట్టిందట.

అంతటితో వదలిపెట్టలేదీ దొరలు! 1840 లో జేమ్స్ ఔచటర్‌లోనీ (Mr. James Ouchterlony) అనేయవ విదేశాలనుంచి మైనింగ్ కార్యకలాపాలలో కాకలుతీరిన ఓఖానాక అనుభవజ్ఞుణ్ణి తీసుకొచ్చి, గూమెనపెంట వదిద్ద త్రవ్వకాలు ప్రారంభించాడు. అంత జాగ్రత్తగా త్రవ్వకంజరిపినా, అయిన కకూ మొండి వెయ్యే మహాయా రాగిగనులు. తర్వాత 1841 లో నో 1842 లో నో, ఈ ఔచటర్‌లోనీ సోదరుడు ఉదయగిరి రాగిగనులను పర్యంకొని ఏడ్లపాటు ముగిక వాళ్ళందరి చరిత్ర ఒక విరవత్రంగా అమ్మువేసి పంచిపెట్టాడు. అందులో "అకపైన శూగనులత్రవ్వకం కష్టదండగ" అనే అభిప్రాయంకూడా పెర్కొ దించాడు. తర్వాత మిస్టర్ బాలీ అనే గవర్నమెంట్ మివరర్ పర్యవేక్షణలు, మిస్టర్ బింగ్ అనే జియలాజికల్ పర్యవేక్షణలు కూడా ఈ ప్రాంతాల్లో పర్యటించి, అక్కడగనులు లాభంలేవని తేల్చారట.

ఐనా ఉదయగిరి వదలలేదు ఇంగ్లీసు వ్యాపారులు. 1867 లో జె. క్యాంప్‌బెల్ అనేయవ ఉదయగిరి ప్రాంతాల్లో గనుల పరిశోధనలు, 1884 లో కాప్టన్ కోల్, మూరల్, హ్యాడిహ డ్రెక్‌మెయిర్ అనే ముగ్గురు వీరాలు దరఖాస్తు పెట్టారు. తర్వాత ఆ ముగ్గురూ వరి హోయినగనుక, వారు వీరాలుల్చి దిగాకోలేదు. క్యాంప్‌బెల్ ప్రభుత్వానికి రాసిచ్చాడు. ఐనా ఔచటర్‌లోనీ కర్కుమ ప్రభుత్వం శ్రోనివ్వకపోగా, ఆయన తర్వాతవారికి ఉదయగిరిప్రాంతంలో రాగిగనులమ త్రవ్వకాలకు అనుమతివ్వలేదు.

—ఏవీ ఉదయగిరి రాగిగనులు పుట్టు పూర్వోత్తరాలు. మీదరిత్రపుటల్లో చూస్తే అక్కడ రాగిగనుల కోసం ప్రయత్నాలు కొంచెం కాదు. అగోస్టస్ కేపరమే వరిపించవప్పుడు ఇవి 1861 తర్వాత ఈ సూరేళ్ళలో వాటి గూర్చి కాస్త ఎంగా పరిశోధన జరిపినవాళ్ళేలేదు దిప్పుడా అక్కడ్లు వేర్పాటు జాగ్రత్తగా పరిశోధిస్తే, ఉదయగిరి ప్రాంతంలో భూగర్భంలో విద్రిమ్మన్న రాగిగనులను తట్టి లేపడం ఏమంత కష్టసాధ్యం కాదేమోవని నా అభి. అట్లాగే జిల్లాలో ఇనుపరాయి ఖనిజానికూడా పెద్దిర్వమైన వరిద్రవుంది. దాన్ని గూర్చి మరొకప్పుడైనా.

రైతుల గోడు

(4 వపేజీ కొరవ)

యింది; అనుకూలంలేక వెత్తిన పవ్వం పడిందవ్వమాట. ఇవ్వాడు ప్రతిరోజు తూస్తున్నారట. ఈ పక్షపాతం హోరమైనది ఈ అన్యాయాన్ని ఫ్యాక్టరీ బోర్డు మీటింగులో రైతు రిపెక్టర్లు ప్రతిఘటించి రైతులకు న్యాయంజేశారాలి.

భక్తవత్సలరెడ్డి ఒక అవివితి తర్యమ అయితపెపుతున్నాడు. అ మా దే ఖా వి తేతిలో వదిరూపాయలు పెడితే ఏదా లేదట ఇది మరీవాసుజంగాత్తంది. ప్రతి రైతూ లోడ్ తో టి ఫ్యాక్టరికి రోడు; ఎవరో కరుతవ్య తవముచిపి పంపుతాడు. వాళ్ళకు ఈ కిముకు ఎట్లా తెలుస్తుంది? మీనేజ్‌మెంటు ఈవిషయంలో విచారణజ పి కఠినమైనవర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అవణ ఫ్యాక్టరివాళ్ళ రైతుకు ఏదీ చెప్పడంలేదు; ఏది ఎంతయ్యేది చెప్పకుండా లేము. విలువకీటప్పుడు కోలంచ్చిమోసి అతనిగుండె ఎగుడుతున్నది. ఒకరైతుకు గురికాలమంటి వాళికు ఎత్తనం పంపగా లేదు. టన్నుధర ఎంతైంది చెప్పలేమ్మ లారిదాడుగ ఎంతైంది చెప్పలేదు; మొత్తం ఎంతోకూడా చెప్పలేదు బ్యాంకు లోన ఇవ్వి ఎ. అందుకో దిగంబుకున్నాడు. రైతుకు ముందేతెలిస్తే ఎంతకంటే ఎక్కువ ధరలో, అంతటే తక్కువ ఇవ్వాలో, అంతకంటే ముందు తమం తిమ్మనే ఎవ కాకముందుండగలరా? దీన్ని నిర్ణక్ష్య మవాల్సి. మోసంపాల్పోమిరేప్పుడు.

ఫ్యాక్టరిలో తమకు ముందు తెలియకుండా మోసపోవాడగు కోటలు జరుగుతున్నాయని, వివరకు తమకికేమా రావడంలేదని రైతుల్లో అలజడిత్తుంది. వెరయింతలే లాభాలు ఎంతో కూడా తమకు తెలియదని కొందరు రైతులు అంటున్నారు. తవకు ఇమ్ము ఖరూ, 195 ఉంటున్న వస్తుందని రైతు పత్రిక్యూరుతుంటాడు; ఎన్నో హామీలు కుంటుతాయి. వివర్శ చెంకిచ్చేది తక్కువయ్యేవరకి హా కాక దక్షతాడు. ఎంతోమంది రైతులు విరుత్సాహంగా ఈమాటకా చెపున్నారు.

రైతులకు వెరయినాగా కష్టంగాలేదు; శ్రమ ఆపిచ్చవలంలేదు. కాని తో ఇకం మొదలు అష్టి విమగపుర్తిస్తున్నాయి కట్టుగా ఇర్చుకు యిస్తున్నాయి. కాబట్టి ఇంత వివిధ ఖర్చుల

జిల్లావార్తలు

(5 వ పేజి కొరవ)

రిస్తున్నారని, దయనీయంగా వున్న యీ ఆర్థికపరిస్థితిలో ఇటువంటి జబర్దస్తీ న్యాయంగాదని, వసూళ్లు వాయిదా వేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

గతసంవత్సరం బకాయిలు చెల్లించలేదనే కారణంగా గంటా రామచంద్రయ్య మోటారు ఎత్తుకపోయారట; దానివల్ల ఆతని మూడెకరాల నిమ్మతోట నిలువునా ఎండిపోయింది. అట్లనే వారిలి తిరిపాలు ఇంజను తీసుకొని పోయారట; నాలుగు ఎకరాల నిమ్మతోట నాశనమైపోయిందట. ఈసంవత్సరం అటువంటి దుష్కార్యానికి పూనుకోవద్దని అనేకులు అర్థిస్తున్నారు.

ఇది ఒక్క తుమ్మలతలపూరు పరిస్థితి కాదు; ఒక్క పంచాయితీ ఆవేదనకాదు. ఈసంవత్సరం కరువుకాటకాలకు గురియవుతున్న వందలాది గ్రామాల దైన్యస్థితికి ఇది ప్రతిరూపం మాత్రమే! అందుకోసమే తుమ్మలతలపూరు వార్తను ఇంత వివరించవలసి వచ్చింది. శిస్తులు, బకాయిల వసూళ్ళు వాయిదా వేయడమనేది పరాహుమూలు నిబారదమైంది. కాని ఈ సంవత్సరం మాత్రం వాయిదా వేయడానికి అవసరమే అవుతుంది, జిల్లా అంతటా మూకుమ్మడిగా వాయిదా అవసరం. నిజంగా బాధలోవున్న గ్రామాలను, రైతులను గుర్తించి వారికిమాత్రం సహాయపడడం బాగుంటుంది.

o o o

ముత్తుకూరులో శిస్తువసూళ్ళకు దండోరా వేశారట. పంటలు పండక రైతు నానాబాధలుపడుతుంటే, ఇప్పుడు శిస్తులు చెల్లించమనడం గొంతుమీద కత్తిపెట్టడమేనని శ్రీ కాకుటూరు తయాగరెడ్డి అంటున్నారు. పెద్దచెరువుక్రింద దాదాపు వెయ్యిఎకరాలు ఆయకట్టువుంటే, సెంటు భూమికూడా సాగుకాలేదట. అక్కడక్కడ ఫిల్టర్‌పాయింట్లు వున్న వాళ్లు మాత్రం కొద్దికొద్దిగా సాగుచేసుకొని, అదీ అంతంతమాత్రంగానే వుందని; ఈ పరిస్థితుల్లో శిస్తువసూళ్ళు పెట్టుకోవడం ఇల్లు కాలిపోతుంటే చుట్టకు నిప్పు అడగడంగా వుందని ఆయనంటున్నారు.

శిస్తువసూళ్ళు ఇక్కడొకచోటనేకాదు; జిల్లా మొత్తమ్మీద ఆలజడిగా అందోళనగా వుంది. రైతుపరిస్థితి ప్రభుత్వానికి తెలుసు. అయినా ఈ విపత్కరస్థితిలో శిస్తు వసూళ్ళకు దండోరా వేయిస్తున్నారంటే ఏమనుకోవాలి? ఏమైనా వసూళ్ళకిది సమయంకాదు. అన్నివసూళ్ళు వెంటనే నిలుపుదలచేయడం ప్రభుత్వ కనీస ధర్మం.

కొమ్మలపూడి వేమాలమ్మ గోడు

ఉపాసు లేతత్వంలో మానవులేకాదు, దేవతలుకూడా నష్టపోతారు. అతే వర్తాను వారి సాయంమాత్రం మానవులకే దక్కుతుంటుంది; దేవతలు దిక్కులేనివారైపోతుంటారు.

కొమ్మలపూడి గ్రామ దేవత వేమాలమ్మకు ఎప్పుడో ఏ పుణ్యాత్ముడో గుడి కట్టించిపోతే, అదికాస్తా మొన్నటి తుఫానుకు నేలమట్టమైపోయిందట. ఊళ్ళోని వాళ్లు దయతలచి తాటాకుతో యింత గూడుకట్టించి, వేమాలమ్మకు ఆచ్ఛాదనం కల్పించారు. అకే కొమ్మాక్కడకూడా పడిపోవడంతో వేమాలమ్మకు పాపంకిరణాలతో గ్రామపెద్దలు గుడ్డకురావి ... చెప్పా

గంటూ ఆమె పేర ఒక గ్రామస్థుడు మాకు రాస్తున్నాడు.

గ్రామాల్లో దేవాలయ నిర్మాణానికి దేవాదాయశాఖవారేదో కొంత ఇస్తున్నారు. గ్రామస్తులా ప్రయత్నం చేయవచ్చుకదా?

కావలిఘరానా దొంగతనం

కావలి కలుగోళమ్మపేటలో 28 తేదీ మధ్యాహ్నం రమణయ్యఅనే బియ్యంవ్యాపారి అంగడికి ఒక పాతికేళ్ళలోపు యువకుడు గంగరావచ్చి, సేల్స్ టాక్సువాళ్లు వస్తున్నారు, మీ అల్లుడు నాకు స్నేహితుడుకాబట్టి, ముందుగా తెలియజేయడానికొచ్చాను,అని చెప్పారట, రమణయ్య పాపం, నిజమేకాబోలు అనుకొని. గల్లాపెట్టెలోని డబ్బుతీసి, ప్రక్కనే గోతంక్రింద దాచిపెట్టాడట. ఇంతలో ఆ యువకుడు 'మంచి బియ్యం వుంటే చూపించు, కొనాలి' అన్నాడట. అంతటి గిత్తరలోనూ బేరం వదులుకోవడం ఇష్టంలేని రమణయ్య, బియ్యం శాంపిల్ చూపడానికి అటు యింట్లోకి పోవడమేమిటి, ఇటు ఈ ఆగంతకుడు గోతం క్రింద డబ్బు రు 400 లు నేజిక్కించుకొనివుడాయించడమేమిటి- అన్నీ క్షణాల్లో జరిగిపోయాయి.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దొంగ దొరికినాదొరకవచ్చు; నేరంరుజువై శిక్షపడినా పడవచ్చు. కాని అంత తెలివిగా, అంత చాకచక్యంగా, అంతసమయస్ఫూర్తితో దొంగతనంచేసిన ఆ యువకుడ్ని ప్రశంసించడమేకాదు, ఘనంగా సత్కరించినా బాగుంటుందికదూ!

కావలి డాక్టర్లకు సన్మానం

దాదాపు పదేళ్ళుగా కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా పనిచేసి, రాష్ట్రస్థాయి గుర్తింపుగా రోలింగ్ షీల్డును సంపాదించిన డాక్టర్ వి. వెంకట్రామయ్య, డాక్టర్ కె. వి. కృష్ణారెడ్డిగార్లను ఇటీవల మల్లారెడ్డి భవనంలో జరిగిన సభలో సన్మానించారు. సభను రాష్ట్ర ఐ. ఎం. ఎ. అధ్యక్షుడు డాక్టర్ ఎ. శ్రీనివాసులుగారు అధ్యక్షించారు.

కావలిశాఖ నిర్వహించిన సామాజిక సేవాకార్యక్రమాలనుగూర్చి డాక్టర్లు శ్రీ శంకరశాస్త్రి, శ్రీ పి. వెంకారెడ్డి, శ్రీ మహేంద్రనాథరెడ్డి, శ్రీ టి. రామలింగంశెట్టి, జవహర్‌భారతి ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రామకృష్ణ ప్రసంగించారు. జవహర్ భారతి కాలేజిలో బి.కాం., బి.ఎ. ఫైనల్ పరీక్షల్లో ప్రథములుగా ఉత్తీర్ణులైన ఎం. వేణుగోపాల్, ఎం. రామకృష్ణరావు గార్లకు రోలింగ్ షీల్డులిచ్చారు.

"నేను తిట్టలేదు"

కావలి మునిసిపల్ ఛేర్మెన్ వరప్రసాదరావును తామతిట్టానన్న ఆరోపణ, కులంపేర దుర్భాషలాడానన్న అభియోగం సర్వాబద్ధం అన్నారు కావలి సభ్యుడు శ్రీ పి. వెంగళరావు. మొన్న 5 తేది పత్రికలవాళ్ళను పిలిచి ఈ వివరణ యిచ్చాడాయన.

రాజాసాహెంలో ఒక డిన్నరులో ఛేర్మెన్ ఆయన్ను కలుసుకున్నారట. ఆ సందర్భంలో కావలివాటర్‌వర్క్సు ఉద్యోగుల బదలీవిషయం తాను ప్రస్తావించగా, దాన్నిగూర్చి కావలిలో తనతో మాట్లాడవచ్చని ఛేర్మెన్ చెప్పారట; మర్నాడు ఛేర్మెన్‌ను, కమీషనరును తాను టీకి పిలిస్తే, ఛేర్మెన్‌రాలేదని; ఫోన్‌చేస్తే కౌన్సిలర్ల సమావేశాలలో వున్నానని చెప్పాడని; అంతకుమించి ఏమీ మాట్లాడలేదని వెంగళరావు చెప్పారు.

మునిసిపల్ ఛేర్మెన్ ప్రజాసేవరాలను గుర్తించి పట్టణాభివృద్ధికి తోడ్పడ్డమాని, రాజకీయ దురుద్దేశంతో తనకు అప్రతిష్ఠపాల్జేయడానికిగాను జరుగుతున్న ప్రచ్ఛన్న పథకంలో ఇదొకభాగమని ఆయన విశదీకరించారు.

పొదలకూరు

మ. భో. ఏమైంది?

పొదలకూరు పంచాయతీ సమితిలో వారం పదిరోజులుగా మధ్యాహ్న భోజన పథకం మూలబడిపోయిందట. సరుకులు సరఫరా కాకపోవడంవల్ల, స్కూల్లోనూ పొయ్యిలలో పిల్లి లేవడంలేదట.

కొండనాలుక్కు మందువేస్తే వున్న నాలుక పోయిందన్న సామెతగావుంది!

పదేళ్లుగా జీతంలేని అర్చకుడు!

కోవూరుతాలూకా వావిళ్ళలోని అలఘనాథస్వామి ఆలయం అర్చకుడు శ్రీ నరసింహాచార్యులుకు దేవాలయ శాఖవారు పదిపన్నెండు సంవత్సరాలుగా జీతభత్యాలు చెల్లించడంలేదట. దేవాలయానికి పుష్కలంగా భూములున్నాయట; అవా మస్తా చెల్లించేవాళ్ళు, వసూలు చేసేవాళ్ళ లేరట, దేవాలయం, తాను ఇంత దీనావస్థలోవున్నా, పాపం ఆ అర్చకస్వామి ఆ బయాల్ని పాడుపెట్టకుండా తనవిధిని కొనసాగిస్తున్నాడని గ్రామముఖ్యుడొకాయన వ్రాస్తున్నాడు. మంచివాళ్ళకే యిట్లాంటి కష్టాలు!

అలగానిపాడు దేవాలయ విభులన్నీ నదిలో కలిసిపోయాయనికూడా అవావిళ్ళవాసి రాస్తున్నాడు. ధర్మకర్తల బోర్డును నియమించకముందు, ఎక్సిక్యూటివాఫీసరు హయాంలో సర్వం స్వాహా అయిపోయిందట. ఉత్తవేతులతో దేవాలయాన్ని బోర్డుకు అప్పగించారట ఇ. ఓ. పాలనలో జరిగినన్ని అక్రమాలు, అవినీతి మరెక్కడా జరిగివుండదేమో అంటాడాయన.

గూడూరు సంస్కృతీ సమ్మేళనం

గూడూరు సంస్కృతీసమ్మేళనం కొత్త కార్యవర్గం 6 తేది ఎన్నికైంది- అధ్యక్షుడు డాక్టర్ వై. జె. ప్రభాకరరెడ్డి, ఆహ్వానసంఘాధ్యక్షుడు డాక్టర్ బి. గంగాధరరెడ్డి, శాశ్వత సంఘాధ్యక్షుడు శ్రీ పెళ్లేటి రాజారామరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ డి. మస్తానరెడ్డి, శ్రీ ఓడూరు గౌస్ మొహిద్దీన్, శ్రీ పి. విశ్వేశ్వరరావు; కార్యదర్శి శ్రీ గిరి సురేంద్రనాథ్, కోశాధికారి శ్రీ జి. లక్ష్మయ్య, సహాయకార్యదర్శులు శ్రీ వి. శ్రీనివాసరావు, శ్రీ ఎస్ వెంకటరామయ్య, శ్రీ వి. గోపీనాథ్, సాహిత్య విభాగ వ్యవహర్త శ్రీ రంగాచార్యులు, నాటక విభాగ వ్యవహర్త శ్రీ ఓ. జనార్దనరావు, సంగీతనృత్య కళాశాల కరస్పాండెంట్ శ్రీ డి. వి. శేషయ్య-వీరు ఎన్నికయ్యారు.

సంస్కృతీ సమ్మేళనం స్థాపించి ఇరవై ఎనిమిదేళ్ళు పూర్తయ్యాయి; 29 లో అడుగుపెట్టింది. ఈరోజుల్లో ఒకసాంస్కృతికసంస్థ యిన్నేళ్లు జీవించడమే అరుదు! కాని సంస్కృతీ సమ్మేళనం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడగల్గింది; గూడూరులో సాహిత్య సాంస్కృతిక వికాసానికి దోహదంచేస్తుంది. ఆశ్చర్యమేమిటంటే, సాధారణంగా ఇద్దరుకలిసి ఒక సంస్థనుపెడితే, రెండోరోజుకు మూడు పీలికలయ్యే తెలుగువారి సాంప్రదాయానికి ఈ సంస్కృతీ సమ్మేళనం బలికాలేదు. గూడూరువాసులు ఎంతో ఐకమత్యంతో ఈసంస్థను పోషించుకరావడం నిలబెట్టుకోవడం, ఆశ్చర్యాన్నేకాదు, ఆనందాన్నీ కలిగిస్తుంది. ఏటా నాటకపోటీలతోపాటు, సంగీతనృత్య పోటీలు, సాహిత్యసభలతో గూడూరుకొక కళాకేంద్రంగా వర్ధిల్లుతూంది. దీని ఆధ్వర్యంలో సంగీతనృత్యకళాశాలకూడా నిర్వహిస్తుండడం గొప్పవిషయం.

ఐతే ఇన్నేళ్లుగా యింతసేవచేస్తున్నా గూడూరు సంస్కృతీ సమ్మేళనానికి ప్రభుత్వ సహాయం పొత్తుగా లేకపోవడం దారుణం. మన సర్కారువారు లెటర్ హెడ్ సంఘాలకు యిచ్చే ప్రోత్సాహంలో పదోవంతయినా యిటువంటి సేవా సంఘాలకిస్తే వీటికష్టాలు తీరిపోతాయి కదా!

హైస్కూళ్లు : వీడ్కోళ్లు

విద్యాసంవత్సరాంతం, దానికితోడు రిటైర్మెంట్ ఘాతం. అందువల్ల హైస్కూళ్ళలో వీడ్కోళ్లు జోరుగానే జరుగుతున్నాయి

సైదాపురం జి. ప. హైస్కూలు వార్షికోత్సవం, పదవీ విరమణచేసిన టీచర్లకు సన్మానం- రెండూ 5తేది జరిగాయి కురుగొండ హెడ్మాస్టరు శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షించిన ఆసభలో మనుబోలు హెడ్మాస్టరు శ్రీ జి. జె, అలెగ్జాండర్ విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టాడు.

పదవీవిరమణచేసిన హిందీ పండితుడు కంభంపాటి వీరరాఘవయ్య, టీచరు ఎస్. ఎం. దేవరత్నంగార్లను హెడ్మాస్టరు శ్రీ ఎం. వాగేశ్వరరావు దుశ్శాలువాలతో సన్మానించారు. విశేషమేమిటంటే, హిందీ పండితుడు శ్రీ వీరరాఘవయ్య స్కూలుకు ఒక గాడ్రెజ్ బీరువా, ఒక సీలింగ్ ఫ్యాన్ దానంచేయడమేకాక, ప్రతి సంవత్సరం ఎస్. ఎస్. సి. పరీక్షలో స్కూల్లో ప్రథముడుగావచ్చిన విద్యార్థికి, తన తల్లి జ్ఞాపకార్థం రూ 100 లు బహూకరించడానికిగాను రూ 1000 లనిధి ఏర్పాటు చేశారు. అంతేకాదు; ఆటల్లో గెలుపొందిన యిద్దరు విద్యార్థులకు రూ 25 లు యిస్తున్నట్టుకూడా ఆయన ప్రకటించారు.

ఉద్యోగం వదులుకోవలసివచ్చినందుకు సాధారణంగా ఎవరైనా బాధపడ్తారు. కాని వీరరాఘవయ్యగారు ఆ బాధలోనూ ఔదార్యం ప్రదర్శించడం అభినందనీయం.

o o o

మహమ్మదాపురం హైస్కూలుహెడ్మాస్టరు శ్రీ ఎం. వి. రామన్, టీచరు శ్రీ ఎం. రాధాకృష్ణయ్య పదవీ విరమణ సందర్భంగా 9 తేది వీడ్కోలు సభజరిగింది. ఆత్మకూరు హెడ్మాస్టరు శ్రీ కె. శ్రీహరి రెడ్డి, జవహర్‌భారతి డాక్టర్ రాయావిత్రాలు ఆసమ్మరించారు: ఆ చార్జి హెడ్మాస్టరు శ్రీ సి. కమురామయ్య సభను అధ్యక్షించారు. తెలుగు పండితుడు శ్రీ జి. శివరామయ్య పద్యాలచదవగా, ఉపాధ్యాయ సమాఖ్యదర్శి శ్రీ బి. రమణయ్య వందనాలు చెప్పారు.

ఆత్మకూరు పోలీస్‌పై ఫిర్యాదు

సోమశిల వర్కుషాపులో చిన్న ఉద్యోగం చేసుకొంటున్న లింగపర్తి వాగేశ్వరరావుమీద ఆత్మకూరు బస్టాండులో ఈ నెల 2తేదీన ఇద్దరు రిక్షావాళ్ళు దౌర్జన్యం చేశారట; అతను పోలీసుకు ఫిర్యాదు చేశాడట. పోలీసులు రిక్షావాళ్ళను అరెస్టు చేసి, తనవద్ద రు 100 లు, మరికొన్ని వస్తువులు కేసుకి పెట్టాలని తీసుకొన్నారని; ఏవాళ్ళకు కేసు పెట్టకపోవడమేకాక, తనడబ్బు తిరిగి యివ్వకపోవ్వా యివ్వడంలేదని పాపం, ఆ పేదవాడు వాపోతున్నాడు. ఏమిటండీ ఈ దౌర్జన్యం!

ఉత్తమ క్రమశిక్షణకు ! ఉన్నత ప్రమాణాలకు !!

కోరుకొండ సైనికపాఠశాల ప్రవేశ శిక్షణాకేంద్రం

నెహ్రూ భారతి

హౌసింగ్ బోర్డు కాలని, పొదలకూరు రోడ్డు, నెల్లూరు-4

1982 సం॥ ఫిబ్రవరిలో రాష్ట్ర స్థాయిలో జరిగిన కోరుకొండ సైనిక స్కూలు ప్రవేశపరీక్షలలో. మాచే పంపబడిన విద్యార్థులలో "50 శాతం" ఉత్తీర్ణులై ఘనవిజయాన్ని సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

మీ బాలుడు ఉత్తమ శ్రేణికి చెందిన ఆఫీసరుగా, ఉన్నత విద్యావంతునిగా ఉత్తమ సంస్కారవంతునిగా, క్రమశిక్షణకు, విజ్ఞానానికి ప్రతీకగా, రూపొందించాలంటే కోరుకొండ సైనిక స్కూలు, మరియు రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న తాడి కొండ, కొడిగెనహళ్ళి రెసిడెన్షియల్ స్కూళ్ళలోచర్చి గవర్నమెంట్ స్కాలర్‌షిప్పులతో చదివించుటకు అభిలషించండి. అందుకు గాను పై స్కూళ్ళలో ప్రవేశమును కల్గించుటకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే, ఉత్తమ శిక్షణనిచ్చి నూటికి నూరుపాళ్ల విద్యార్థి విజయం సాధించేలా మా విద్యాసంస్థ మీ బాలుని తీర్చి దిద్దుతుంది.

కోరుకొండ సైనిక స్కూలులో ఏటా రూ 6600/-లు ప్రభుత్వ స్కాలర్ షిప్పు పొందు అవకాశం కలదు. పరిమిత సంఖ్యగల సీట్లు వ్యక్తిగతశ్రద్ధ ఉత్తమ బోధనాపద్ధతులు మా విద్యాలయపు విశిష్టతలు.

1) ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలలో శిక్షణ ఇవ్వబడును.
2) బాలుర వయస్సు 9 నుండి 12 వరకు మధ్య ఉండవలయును.
3) గృహ వాతావరణమును మరిపించు వసతి సౌకర్యము కలదు
4) 1983 మార్చి 16 నుండి క్లాసులు ప్రారంభమగును. అడ్మిషన్లకై త్వరపడండి.
5) మాజీ / సైనికోద్యోగులకు, ఉద్యోగుల పిల్లలకు / తెగలకు ప్రత్యేక రిజర్వేషన్లు కలవు.
6) ఇతర వివరములకు కరెస్పాండెంటుగారిని కలిసి తెలుసుకొనవచ్చును.

...ted & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, [illegible] Street, Nellore-1 (A. P.)